# వైసీపీ లోకి వలసల జోరు

## - సాదరంగా ఆహ్వానించిన కన్నబాబు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కరప మండలం వేలంగి గ్రామానికి చెందిన టీడీపీ, జనసేనకు చెందిన పలువురు శుక్రవారం వైస్సార్సీపీ పార్టీలో చేరారు. వీరందరికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. రమణయ్యపేటలో ఉన్న వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా క్యాంపు కార్యాలయం నందు, వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు మరియు కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై, కాకినాడ రూరల్ శాసనసభ్యులు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, కురసాల కన్నబాబు సమక్షంలో, కరప మండలం, వేళంగి గ్రామం వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముడుగు కృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు చిట్టూరి అప్పన్న, సోమభత్తుల ప్రసాద్, చిన్నం శేఖర్, ఎర్ర సతీష్, నిర్మలరావు, కాంతారావు, కురం వీర్రాజు, దాట్ల దుర్గాప్రసాద్, ఆలపాటి రాజకుమార్, కేదాసి రమణ, ఉడ నరేష్, మారెళ్ళ సత్తిబాబు తదితరులు సుమారు 30 మంది వై.ఎస్.అర్.కాంగ్రెస్ పార్టీలో చేరారు.


17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా








ఓటమెరుగని నేతగా మాజీ హెూంశాఖామంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పెద్దాపురం నియోజకవర్గంలో కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముందుకు దూసుకుపోతున్నారు. 2014, 2019 రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి హ్యాట్రిక్ కొట్టాలన్న దృఢ సంకల్పంతో చినరాజప్ప వ్యూహాత్మకంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ కార్యకర్తలకు, నాయకులకు నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్నారు. చినరాజప్ప కంటే వైసీపీ అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నివిధాలా వెనుకంజలో ఉన్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది..పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.800 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్లు, పార్క్, కమ్యూనిటీ హాల్లు, వాగులపై వారధులు నిర్మించి ఆ ప్రాంత ప్రజలకు నిమ్మకాయల చినరాజప్ప దేవుడుగా నిలిచారన్న ప్రచారం సాగుతోంది. ఈ టీడీపీ ప్రభుత్వ హయాంలో వేలకోట్లతో అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని చినరాజప్ప అభివృద్ధి చేశారు. అన్ని సమయాల్లో ఇంటికి పెద్దన్నలాగా అందరికీ అందుబాటులో ఉండి సమగ్ర న్యాయం చేసిన అందరి బిడ్డగా చినరాజప్పకి గుర్తింపు ఉంది. ఆయన కుమారుడు అదే తరహాలో సేవలు అందిస్తూ తండ్రికి తగ్గ కుమారుడిగా పిలవబడుతున్నారు. వచ్చే ప్రతి కార్యకర్తను గౌరవంగా నవ్వుతూ పిలిచే పలకరింపుకి అందరూ ఆనందం చెందుతున్నారు. చినరాజప్ప ముఖ్య అంతరంగికుడు 7 స్టార్ రాజు సేవలు గొప్ప విలువైనవిగా ప్రజల మాట. మొత్తం మీద వైసీపీ అభ్యర్థి కంటే చినరాజప్ప పూర్తి స్థాయిలో ముందంజలో అన్నివిధాలా ఉన్నారనే చెప్పవచ్చు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సూర్య బ్యూరో కొమ్మన సతీష్ అందించిన క్షేత్రస్థాయిలో కథనం..

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

- ప్రజలతో మమేకమై అందరికంటే ముందుగా ప్రచారంలో దూసుకుపోతున్న చినరాజప్ప
- చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలు
- రాష్ట్ర హెూంశాఖ మంత్రిగా గర్వం లేని స్వచ్ఛమైన సేవలు ప్రజలకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయి..
- పెద్దాపురం నియోజకవర్గంలో చినరాజప్ప చేసిన అభివృద్ధే ఆయన ఐకాన్
- నిమ్మకాయల చినరాజప్ప వెంటే నియోజకవర్గ ప్రజలంతా..
- దూసుకుపోతున్న సైకిల్... విరిగిపోతున్న ఫ్యాన్ రెక్కలు

# ఓటమెరుగని నిమ్మకాయల చినరాజప్ప


- మిగతా 3 లో..





# కూటమి గెలుపు ఖాయం

- పిఠాపురంలో పవన్ కళ్యాణ్ లక్ష మెజార్టీకి కృషి
- ఇంటింటి ప్రచారంలో కూటమికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే టి.వి. రామారావు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో గెలుపే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ప్రతి ఒక్కరూ గాజు గ్లాస్ కి, సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, కాకినాడ పార్లమెంట్ జనసేన సభ్యులు మరియు రూరల్ జనసేన ఇంచార్జ్ టి.వి.రామారావు పేర్కొన్నారు. కాకినాడ తన నివాసంలో పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ మరియు ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, అలాగే ప్రతి నియోజకవర్గంలో ప్రజలు వైకాపా ప్రభుత్వాన్ని నమ్మటం లేదని జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుంటామని ముక్తకంఠంతో తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఎక్కువగా దళితులపై అఘాయిత్యాలు జరిగాయని, అరాచకాలు, భూకబ్జాలు జరిగేయని, ఎవరు కూడా వైకాపా ప్రభుత్వాన్ని జగన్‌మోహన్ రెడ్డిని నమ్మడం లేదని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆయన ఆదర్శాలను చూసి పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. అనంతరం మాదిగ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాట్లాడుతూ.. జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థులకు రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణమాదిగ సూచనల మేరకు పూర్తి మద్దతు ఇవ్వడం జరిగిందని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా మాదిగ పోరాట సమితి పనిచేస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో కాపు నాయకులు జానపాముల నాగబాబు, ఎన్.బాలగంగాధర్ తిలక్, నాయకులు కొండుమూరి గంగాధర్, పలివెల నవీన్, దూలపల్లి కృష్ణ, దూలపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి ఎన్డిఏ కూటమి పాలనతోనే సాధ్యం

## - మువ్వా శ్రీనివాస్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** వైసీపీ అరాచక పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 30 సంవత్సరాలు వెనుక బడింది అని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కూటమి అభ్యర్థులైన కొత్తపల్లి గీత, మిరియాల శిరీష దేవి విజయాన్ని కాంక్షిస్తూ ఎటపాక ఎస్సి కాలనీ లో శుక్రవారం అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో అనంతరం ఏర్పడబోయే కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధి మెరుగ్గా ఉంటుందని ఆయన అన్నారు. ఎన్డిఏ ప్రవేశపెట్టిన మేనిపెస్టో జగన్ రెడ్డి గుండెల్లో గునపం దిగినట్లు ఉందని, ప్రజల నుంచి వస్తున్న స్పందనే దీనికి నిదర్శనం అని ఆయన అన్నారు. అరాచకం, విధ్వంసాలను నమ్ముకున్న జగన్ రెడ్డిని గద్దె దించి, వైసీపీ ని భూస్థాపితం చేసేందుకు ప్రజలంత సిద్ధంగా వున్నారు అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పి టీసి గోడేటి రవి కుమార్, టీడీపీ నాయకులు అనుగోజ్ మురళి, గిరిజన నాయకులు ఊకె ముత్తయ్య, తుర్రం సూర్యం, టీడీపీ నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, పలుపులేటి రాంబాబు, కోడి కాంతారావు, సుకురామ్, మువ్వా రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలనే తెలుగుదేశం కూటమి లక్ష్యం

## - విస్తృతస్థాయి సమావేశంలో సుజయ్ కృష్ణ రంగారావు & కొండబాబు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** విద్యుత్ బిల్లులు, ఇంటి పన్నులు నిత్యావసర వస్తువుల ధరలు ఇలా అన్నీ పెంచుకుంటూ పోయిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని తరమి కొట్టి, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ప్రజా సంక్షేమ పాలన అందించడమే తెలుగుదేశం కూటమి లక్ష్యమని మాజీ మంత్రివర్యులు కాకినాడ జిల్లా ఇన్చార్జి సుజయ్ కృష్ణ రంగారావు పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కాకినాడ అర్బన్ అండ్ రూరల్ నియోజకవర్గ పర్యటన సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొండబాబు అధ్యక్షతన గురువారం కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ తోట నవీన్, జనసేన నాయకులు పెసింగి ఆదినారాయణ, బిజెపి నాయకులు గట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనంతా పన్నులు, ధరలు పెంచుకుంటూ పోవడంతోనే సరిపోయిందని, దోచుకో దాచుకో నినాదంతోనే ఐదేళ్లు గడిచాయని, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ బిల్లులు, పన్నులు, పెట్రోలు, నిత్యావసర వస్తువుల ధరలు, విపరీతంగా పెరిగిపోయాయని, వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు విసిగి చెందారని, రాబోయే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.

రేపు అనగా 4వ తేది శనివారం కాకినాడ సిటీ నియోజకవర్గం నందు జరుగు చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.






# అనపర్తిలో ఫ్యాన్ ఎదురీత !

అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పోటీ చేస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 95,207 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన ఆయన...ఈ ఎన్నికల్లో ఎదురీత తప్పడం లేదు. ఆయన చేసిన... చేస్తున్న కొన్ని తప్పిదాలే ఈ పరిస్థితికి కారణమని రాజకీయ పరిశీలకుల భావన. వాటిలో జగనన్న కాలనీలకు భూసేకరణలో కోట్లాది రూపాయల స్వాహా చేశారని అంశం ఒకటి.. పార్టీ కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేయడంలో విఫలమయ్యారనే అంశం మరొకటి.. అధికారం వచ్చాక చుట్టూ చేరిన కుటుంబ బంధువులకు, ఇతర నాయకులకు తప్ప కష్టపడిన క్యాడర్‌ను విస్మరించారనేది మరో విమర్శ... ప్రతిపక్ష పార్టీ ఎన్ని అవినీతి చేసినట్లు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు దారి తీసింది. ప్రత్యర్థికి టిడిపిలో పోటీ చేసే అవకాశం లేకుండా చేయడానికి చేసిన తెరచాటు రాజకీయం కూడా కొంత మైనస్‌గా మారింది. కొడుకు హాస్పిటల్ నిర్మాణం వెనుక ఓ భారీ కార్పొరేట్ సంస్థ విరాళం ఉందనే విమర్శలు త్రిప్పికొట్టలేని పరిస్థితి మరీ ఘోరంగా ప్రజలు చర్చిస్తున్నారు. ఇక ప్రత్యర్థి ప్రచారం ముందు కూడా తట్టుకోలేకపో తున్న పరిస్థితి కనిపిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు.అనపర్తి నియోజక వర్గంలో సిట్టింగ్ఎమ్మెల్యేసత్తిసూర్యనారాయణరెడ్డి ఎదురీతపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**


- మిగతా 2 లో..

- అందరికీ ఇళ్ళలో అంతులేని అవినీతి అక్రమాలు
- కొడుకు హాస్పిటల్ నిర్మాణం వెనుక ఓ భారీ కార్పొరేట్ సంస్థ విరాళం ఉందనే విమర్శలు ఖండించలేని పరిస్థితి
- భార్య, కుటుంబసభ్యుల చేతిలో రబ్బరు స్టాంప్‌గా సూర్యనారాయణరెడ్డి
- గతంలో విమర్శించినవారిని అందలం ఎక్కించడం... పార్టీ కోసం ఋయన విజయం కోసం కష్టపడినవారిని దూరం చేసుకోవడంఇతని నైజం అని గుసగుసలు
- డాక్టర్‌గా వైద్యరంగానికి న్యాయం చేయడం లేదని విమర్శ
- అవసరం అయితే తప్ప ప్రజల్లోకి వెళ్ళడం గాని, ప్రజల కష్టాలు తెలుసుకోవడం గాని, ప్రజా సమస్యలను పరిష్కరించడం గాని చేయలేని పరిస్థితి
- పార్టీ కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని విమర్శలు
- ప్రతిపక్ష పార్టీ ఎన్ని ఆరోపణలు చేసినా సమాధానం చెప్పలేని పరిస్థితి
- అనపర్తిలో ఊడిపోతున్న ఫ్యాన్ రెక్కలు

# పిఓ,ఏపీఓ లకు రెండోరోజు శిక్షణ

## - పర్యవేక్షించిన ఆర్వో వెంకటరావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధులకు నియమితులైన పిఓ, ఏపిఓ లకు రెండో రోజైన శుక్రవారం కూడా శిక్షణా కార్యక్రమం కొనసాగింది. సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు పర్యవేక్షణలో స్థానిక పిఆర్ ప్రభుత్వ కళాశాలలో మాస్టర్ ట్రైనర్లు వీరికి శిక్షణని ఇచ్చారు. సుమారు 250 మంది హాజరైన ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రధానంగా ఈవీఎం, వివి ప్యాట్ల నిర్వహణ, వాటి పనితీరు, ఎన్నికల విధుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్వో వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరగడంలో పిఓ, ఏపిఓలు కూడా క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. ప్రతి ఉద్యోగి సమన్వయంతో పనిచేసినప్పుడే సమర్థవంతమైన సేవలు అందించగలమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
శనివారం
4 మే 2024



## దివ్యశ్రీ ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రాపురం పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ సతీమణి దివ్యశ్రీ ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారంలో భాగంగా రామచంద్రపురం పట్టణం లో 22వ వార్డు పరిదిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సూర్యప్రకాష్‌ని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్ పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేనలో చేరికలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తమ్మవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గొల్లపల్లి సుబ్రమణ్యం తన అనుచరులు 20 మందితో కూటమి అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీలోనికి చేరారు. గ్రామ వార్డు నెంబర్‌గా ఉండి, వైసిపి పాలనలో గ్రామానికి ఏ మేలు చేయలేక పోయామని, పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నమ్మి జనసేన పార్టీలోకి రావడం జరిగిందని గొల్లపల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు. అలాగే నేమాం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రేవు రాజు తన అనుచరులు 15 మందితో కూటమి అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీలోనికి చేరారు. గ్రామ 12వ వార్డు నెంబర్‌గా ఉండి, వైసిపి పాలనలో గ్రామానికి ఏ మేలు చేయలేక పోయామని, పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని జనసేన పార్టీలోకి రావడం జరిగిందనన్నారు.

# దోపిడీదారుల నుండి కాకినాడను కాపాడుకోవాలి

- కూటమికి దళిత, కార్మిక, కాపు, మత్స్యకార సంఘాల మద్దతు
- టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికే అధికారం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడను దోపిడీదారుల నుండి కాపాడుకోవాలని దీనికి తమ మద్దతు ఉంటుందని అందువల్ల టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయాలని కోరుతున్నట్లు దళిత, కాపు, కార్మిక, మత్స్యకార సంఘాలకు చెందిన పలువురు నేతలు పేర్కొన్నారు. కాకినాడను దోపిడిదారుల బారి నుండి రక్షించేందుకు అందరూ ఏకమై వారిని తరిమికొట్టాలంటూ పిలుపునిచ్చారు. శుక్రవారం కాకినాడలోని ఓ ప్రైవేటు హెటల్లో జనసేన పార్టీకి చెందిన వివిధ విభాగాలకు చెందిన నాయకులు విడివిడిగా విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఈ సమావేశ ఉద్దేశాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాకినాడ పార్లమెంటు పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నేతలు మెగాస్టార్ చిరంజీవి, జనసేనాని పవన్ కుటుంబ సభ్యులపై ఎన్నో రకాలుగా కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ వ్యాఖ్యలను తాము, పవన్ మరిచిపోలేదన్నారు. ద్వారంపూడి అక్రమాలను ఎండగట్టి అతని ఓటమికి కృషి చేస్తామని చెప్పారు. ద్వారంపూడి అక్రమాలు ఒక్కొక్కటి బయటికి త్వరలో ప్రజలకు తెలియజేస్తామని అందువల్ల పవన్ ఆశయాన్ని అందరూ గెలిపించాలని కోరారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడితో పాటు రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. లారీ అసోసియేషన్ జిల్లా మాజీ నాయకుడు దుగ్గన బాబ్జి మాట్లాడుతూ తాము 2019లో ద్వారంపూడి విజయాన్ని కోరుతూ 72 సంఘాలతో సమావేశం నిర్వహించామని, అతని తీరు వల్ల కాకినాడలో సంఘాలను విడదీసి ట్రాన్స్‌పోర్ట్ రంగానికి తీవ్ర నష్టం కలిగించారన్నారు. లారీలకు ఓనర్లుగా ఉన్న వాళ్ళు వాటిని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ సిటీలో వనమాడి, పార్లమెంటుకు తంగెళ్లను గెలిపించుకోవాలని బాబ్జి కోరారు. జనసేన మత్స్యకార విభాగం జిల్లా అధ్యక్షుడు మల్లాడి రాజు మాట్లాడుతూ కాకినాడలో ఎమ్మెల్యే ద్వారంపూడి మత్స్యకారులను అవమానపరిచే రీతిలో వ్యాఖ్యలు చేసినా దానిపై సరైన వివరణ ఇవ్వకపోవడంతో ద్వారంపూడిని ఓడించేందుకు మత్స్యకారులంతా విశేష కృషి చేస్తామన్నారు. జనసేన నాయకులు దాసరి కిరణ్ మాట్లాడుతూ కాకినాడ జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ తన ప్రచారంలో దూసుకుపోతున్నారని అతనిపై కావాలనే దుష్ప్రచారం చేసేందుకు ద్వారంపూడి, సునీల్ ప్రయత్నం చేసినా వాటిని ఓటర్లు పట్టించుకోవడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే కార్మిక నేత టీవి రామారావు మాట్లాడుతూ కాకినాడ పోర్టులో ఎన్నో అక్రమాలు చేస్తున్నారని టన్నుకు రెండు రూపాయలు చొప్పున వసూలు చేస్తూ ఈ అక్రమ సొమ్ము ద్వారంపూడి ఖాతాలో చేరుతుందన్నారు. బీజేపీ నాయకుడు కొక్కిలిగడ్డ గంగరాజు మాట్లాడుతూ కాకినాడ పోర్టులో అక్రమ వసూలు ద్వారంపూడి చేస్తున్నడని అడిగితే తమపై కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టులో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు సరఫరా జరుగుతుంటే తాను అడ్డుకుంటే కేసులు పెట్టి వేధిస్తున్నట్లు గంగరాజు పేర్కొన్నారు. మాదిగ మహాజన సంఘం సభ్యులు వల్లూరు సత్తిబాబు మాట్లాడుతూ దళితులకు వైసీపీ ఎన్నో పథకాలు రద్దు చేసిందని, అంబేద్కర్ విదేశీ విద్య విధానం పేరు మార్చేసేసిందని, దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును ఎమ్మెల్సీగా కొనసాగించడం తమ జాతికి ఎంతో బాధిస్తుందన్నారు. రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ రంగారావు మాట్లాడుతూ జనసేనను అందరూ ఆదరించాలని అందుకు అనుగుణంగా పవన్ రాష్ట్ర ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు. ముద్రగద్ర జనసేనానిపై చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన కుమార్తె ఖండించడం శుభ పరిణామన్నారు. తన తండ్రిని వైసీపీ వారు వాడుకుంటున్నారంటూ ఆమె చెప్పినదని ఇప్పటికైనా ముద్రగడ తన బుద్ధిని మార్చుకోవాల న్నారు. ముద్రగడ వెంట వైసీపీకి చెందిన నకిలీ కాపులే ఉన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి చెందిన అభ్యర్థులను గెలిపించాలంటూ తాము రాధా రంగ మిత్రమండలి తరపున ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పలు సంఘాలకు చెందిన జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థి శ్యామ్ కుమర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురం నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కరమే తమ లక్ష్యమని స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉప్పలగుప్తం మండలంలో కూనవరం, గోపవరం, గొల్లవిల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రజలను కలిసి విజల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తమను ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఉప్పలగుప్తం మండలం ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని, 29 సంవత్సరాలుగా ప్రజల్లో ఉన్నానని, ప్రజలు కష్టం తెలిసినవాడిగా నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో అడుగడుగున మహిళలు హారతితో స్వాగతం పలికారు. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలు ఆదరిస్తున్న ప్రతిఒక్కరికిశ్యామ్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. అమలాపుర ం నియోజకవర్గం ను అభివృద్ధి బాటలో నడిపిస్తానని శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోలుపెద్దకాపు, బుడ్డిగా శ్రీను, శివగంగ శ్రీను, ఇంటూపల్లి నాగబాబు, తొత్తరముడి సాయి, జాంగా బుజ్జి, గుత్తుల కృష్ణ, తొత్తరముడి నాగేశ్వరరావు, యళ్ల భద్రరావు, నందుల సత్య నాయడు, బడుగు చందు, పరమట భీమమహేష్, జిత్తుక సచిన్, పులుసుగంటి నాని, నక్కా బాలనాగ సురేష్, యళ్ల సత్యనారాయణ, పరమట నాగేశ్వరరావు, పరమట దొరబాబు, పరమట జాన్ మరియ అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో పోలీసులు 'ఫ్లాగ్ మార్చ్'



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికల నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో పోలీసులు శుక్రవారం 'ఫ్లాగ్ మార్చ్' కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహళ్లి పర్యవేక్షణలో రంపచోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సివిల్, సిఆర్‌పిఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వర రావు, సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయముగా భయం, పక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసులు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతీ ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.

## రాబోయే తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్

### జీవోను రద్దు చేస్తాం - కొండబాబు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజల ఆస్తులు దోచుకోవడానికి వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవోను రేపు రాబోయే తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో రద్దు చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం కొండబాబు బార్ అసోసియేషన్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి ఓటును అభ్యర్థించారు. బార్ అసోసియేషన్ సభ్యులు ప్రజల ఆస్తులకు విఘాతం కలిగించే ల్యాండ్ టైటిల్ యాక్ట్ జీవోను రద్దుకు సహకరించవలసిందిగా కొండబాబు కోరారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించవలసింది పోయి ప్రజల ఆస్తులను దోచుకోవడానికి వైసిపి ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను తీసుకు వచ్చిందని, రేపు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ల్యాండ్ టైటల్ యాక్ట్ ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు కొటికలపూడి శ్రీనివాస్, జవహర్ అలీ, కాకర వెంకటేశ్వరరావు, బొగ్గవరపు గోకుల కృష్ణ, దండుప్రోలు నాగబాబు, చెక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియ సమస్యలు గాలికొదిలారు

### - కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ముమ్మిడివరం నియోజకవర్గంలో వేటే జీవనాధారంగా జీవించే ఎంతో మంది మత్స్యకారులకు అన్ని విధాలుగా అన్యాయం జరుగుతోందని, తీరప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన చేయలేని ఈ అసమర్థ నాయకులను ఈ ఎన్నికల్లో ఓడించాలని ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పిలుపునిచ్చారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని ఐ పోలవరం మండలంలోని భైరవపాలెం,తీర్ధాలమొండి ప్రాంతంలో శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని చాలా తీరప్రాంతాల్లో సరైన రోడ్లు సదుపాయాలు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీర్ఘకాలం క్రితం ఉప్పుటేర్లపై శిధిలావస్థలో ఉన్న వంతెనలతో ఏక్షణాన కూలిపోతాయో తెలియక తీరప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయిదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ప్రాంతానికి వంతెనలు నిర్మించిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గంలోని మత్స్యకారుల ప్రాంతాలకు తాగునీటి పైపులు వేసుకెళ్లి తాగునీరు అందివ్వడంలో విఫలమయ్యారన్నారు. ఏదో ఒక ప్రాంతానికి నీళ్లిచ్చినంత మాత్రాన అందరి దాహం తీర్చినట్లు ప్రగల్భాలు పలకడం ఎంతవరకు సరైందని ప్రశ్నించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధూర్‌ను గెలిపించాలని, గతంలో చూసిన అభివృద్ధిని మళ్లీ చూస్తారన్నారు. తాను గెలిచిన వెంటనే తీరప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించి వెంటనే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో పాల్గన్న సుబ్బరాజుకు ప్రజలు హారతులు పట్టి స్వాగతం పలికారు..ఆద్యంతం ఆయన వెంట నడిచి బ్రహ్మారథం పట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అనపర్తిలో ఫ్యాన్..ఎదురీత !

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి ఎన్నికల్లో ఎదురీదుతున్నారు. నియోజకవర్గంలో కుటుంబ బంధువుల అతితో సమస్యలవైపు కన్నెత్తి చూసే అవకాశం లభించలేదని తెలుస్తోంది. ఎన్నికలు తరుముకొచ్చాక హడావిడిగా అభివృద్ధి కార్యక్రమాలు అంటూ శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ సామాజికవర్గాలను ఆకట్టుకునేందుకు కేటాయించిన స్థలాలు గాడి తప్పాయి అంటున్నారు. నియోజకవర్గంలో ప్రజల కోసం కేటాయించిన ఇళ్ళ నిర్మాణాలపైన స్థలసేకరణపైన అవినీతి అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాల దగ్గర నుంచి లబ్ధిదారుల వరకూ అనేక ఆరోపణలు గుప్పిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో రహదారులు అధ్వాన్నంగా ఉన్న పరిస్థితుల్లో రహదారుల అభివృద్ధికి నోచుకోకపోవడం, చివరి క్షణాల్లో తూతూమంత్రంగా రిపేర్లు చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ ఆరోపణల నేపథ్యంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డిని ప్రజలు ఏమేరకు ఆదరిస్తారు అనే అంశంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## జోరు వర్షంలో కూడా ఆగని కూటమి ప్రచారం

- కూటమితోనే మహిళలకు సంక్షేమం యువత కు ఉపాధి
- పాటి చలపతిరావు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలోని కొత్త బజార్‌లో కూటమి అభ్యర్థులైన తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థిని మిరియాల శిరీష దేవి, బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గెలిపిస్తే కూటమి మేనిఫెస్టో ముఖ్యంగా మహిళలకు సంక్షేమ పథకాలు మరియు యువతకు ఉపాధి పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి మాట్లాడుతూ మేనిపెస్టో లో వందల హామిలు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు గుచ్చు టోపీ పెట్టాడు అని, మధ్యపాన నిషేధం పేరుతో మహిళలతో ఓట్లు వేయించుకొని కల్తీ మాద్యం తెచ్చి పేదల ప్రాణాలను తీసాడని ఆయన అన్నరు. జగన్ రెడ్డి సర్కార్ ని సమాధి చేసి, సంపద సృష్టి ఆదాయం పంపిణి నినాదం తో ముందుకు వెళున్న చంద్రబాబు నాయుడిని ముఖ్య మంత్రి చేయాలనీ, దాని కోసం కూటమి అభ్యర్థులను గెలిపించు కోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి దుద్దుకూరు రాము, బూత్ ఇంచార్జ్ పాటి దామోదర్‌రావు, డివిజన్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి డివిజన్ పాటి సంపత్, తొమ్మిదవ వార్డ్ మెంబర్ అలవాల వెంకటరావు, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ సరిహద్దు వెంకన్న, బండారిపల్లి హరినాథ్ బాబు, దాడి రామకృష్ణ, దాడి ప్రవీణ్, సగ్గుర్తి ప్రసాద్, కోతూర్తి శ్రీకాంత్, కొతూర్తి కోటయ్య, లంక హరీష్, అనుగోజు అశోక్, బొద్దులూరి తిరుమలేశ్వరం, ఎల్లంకి రామకృష్ణ, పాలడుగు నవీన్, చిర్రా వెంకటేశ్వర్లు, చిర్ర వీరబాబు, సిలివేరు ఆంజనేయులు, కొల్లూరి శ్రీను, సద్దెనపు సత్యనారాయణ, బంటు వెంకన్న, రాసాల చంటి, సెగ్గం బాబురావు, రాసాల మధుబాబు, చింతకాయల వెంకటేశ్వర్లు, సిర్ర గంగరాజు, సిర్రా రాము, సిర్ర వీరబాబు, చింతకాయల సత్యనారాయణ, చింతకాయల మోహన్రావు, సిలివేరు శ్రీను, సిలివేరు ప్రసాద్, సిలివేరు శ్రీరామ్మూర్తిపాల్గొన్నారు.

# మధ్వ సిద్ధాంతం చాలా గొప్పది

### - ఆనంద తీర్థాచార్








**కాకినాడ, మేజర్ న్యూస్ :** మధ్వ సిద్ధాంతం చాలా గొప్పదని వాటి ప్రయోజనాలను మాధ్వ గృహస్థులకు వివరించడానికి నిరంతరం కృషి చేయాల్సిందిగా రఘోత్తమ తీర్థ మూల బృందావన మఠ ప్రతినిధిపండిత ఆనంద్ తీర్థ ఆచార్ అన్నారు. తిరుక్కోళూర్ క్షేత్రాన్ని సందర్శించి గురువుల సేవ అనంతరం కాకినాడ మధ్య సభ యువజన విభాగ అధ్యక్షులు మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్‌ను గురువుల ప్రసాదాన్ని అందజేసి శేషవస్త్రంతో ఆనంద తీర్థ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాది మఠాధీశులు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ పర్యవేక్షణలో జయతీర్థ విద్యాపీఠం నందు విద్య నభ్యసించడం పూర్వజన్మ సుకృతమే కాక వారి అనుగ్రహంతో మాధ్వ పౌరోహిత్యం చేపట్టడం మాత శిష్యునిగా భగవంతుడు ఇచ్చిన వరం అన్నారు. మధ్వ సిద్ధాంతంతో పాటు గురువుల ఆశయాలను గృహస్తులకు వివరించేందుకు నిరంతరం కృషి చేయాలనిఅందుకు పౌరోహిత్యం ద్వారా మానవ జన్మ సార్థకత చేసుకోవాలన్నారు. నిరంతరం మధ్వ శాస్త్రాలను అధ్యయనం చేయడమే కాక ప్రవచన రూపంలో ఎప్పటికప్పుడు అందించాలని ఆశీర్వదించారు. మఠ పూర్వ యతివరేన్యులు శ్రీశ్రీశ్రీ సత్యధీశతీర్థ స్వామీజీ వంశీకులు కావడం గొప్ప అదృష్టమని, గురువుల సేవతో పాటు మధ్వ గ్రంథాల అధ్యయనం కూడా చేయడం ద్వారా మధ్వమత గొప్పతనం గురువుల మహిమాన్విత తెలుసుకోవడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. గురువుల దర్శనానికి రావడం వారి అనుగ్రహం సంపూర్ణంగా పొందారని ఆనంద తీర్థ చార్ అన్నారు. యాత గిరి మాధ్వ పంచాంగాన్ని అందజేయగా వాటిలోని విషయాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా కొనియాడుతూ మధ్య సిద్ధాంత ప్రచారానికి మీ కుటుంబం చేస్తున్న సేవలకు భగవంతుని అనుగ్రహంతో పాటు గురువుల ఆశీస్సులు తప్పక ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు అంతకుముందు శ్రీ రఘోత్తమ తీర్థ మూల బృందావనానికి పండిత మురళి ఆచార్ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకము విశేష పూజలు జరిగాయి.

యాతగిరి మద్వేష్ మాట్లాడుతూ గురువుల రథోత్సవ మరియు పల్లకి ఉత్సవ సేవలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని ఉత్తరాది మఠ పరంపరలో శ్రీ రఘోత్తమతీర్థుల స్వామీజీ పర్యాయం ప్రత్యేకంగా ప్రస్తావించుకోవచ్చని స్వామీజీ స్వర్ణయుగంగా మఠ చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉంటుందని చెప్పారు ఇదే ప్రాంగణంలో శ్రీ సత్య ప్రమోద తీర్థ మూల బృందావనంూడా ఉండటం మనందరి పూర్వజన్మ సుకృతంగా ప్రతిఒక్కరు భావించాలన్నారు. ప్రస్తుత పీఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశ్రమ స్వీకారం కూడా రఘోత్తమ తీర్థులమూల బృందావనం వద్దే జరిగిందన్న విషయాన్ని గుర్తు చేసుకుంటూ ఇంతటి మహిమాన్విత ప్రాంతాన్ని దర్శించుకోవడం జరిగిందన్నారు. అపర రఘూత్తమ తీర్థులుగా కీర్తించబడుతున్న శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ పర్యవేక్షణలో దేశంలో అన్ని ప్రాంతాలందు జ్ఞాన యజ్ఞ కార్యక్రమాలతో పాటు పండితులచే విశేష ప్రవచనాలను కూడా జరుగుతూ ఉన్నాయని మన ఆంధ్ర ప్రాంతంలో సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్ ఆధ్వర్యంలో స్వామీజీ ఆదేశాలతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ మాధ్వ గృహస్థులను అందులో భాగస్వామ్యం చేయడం ద్వారా మధ్య మత కార్యక్రమాల గొప్పతనాన్ని నిరంతరం ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇటీవల కాకినాడ మధ్వ కమిటీ ఆధ్వర్యంలో బృహతి సహస్ర యాగ విజయవంతంగా నిర్వహించడం గురువుల అనుగ్రహమేనని చెప్పారు. గురువుల కీర్తనలను తుంగమని, మౌనికలు ఆలపించగా రఘోత్తమ గురువుల బృందావనానికి ప్రదక్షణాలు చేయడం, రమామని కూడా గురువులను దర్శించుకోవడం జరిగింది.

## బీసీలు వైసిపి పార్టీకి వెన్నెముక

- కన్నబాబుకు బీసీలు అండగా ఉండాలి
- ఎమ్మెల్సీ కుడిపూడి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** వెనుకబడిన తరగతులు అంటే వెనుకబడ్డవారు కాదని వైసిపి కి వెన్నెముక వంటివారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ బాబు అధ్యక్షతన శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో బీసీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ శెట్టిబలిజ సామాజిక వర్గానికి పెద్ద పీట వేయడం జరిగింది అన్నారు. కాకినాడ రూరల్ ,కరప మండలాలలో ప్రత్యేక కల్యాణ మండపాలు కట్టించిన విషయాన్ని గుర్తుచేసారు. అదేవిధంగా పశ్చిమగోదావరిలో మొట్టమొదటిసారిగా ఎమ్మెల్సీ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, జిల్లా పరిషత్ పదవులు బీసీ శెట్టిబలిజ సామాజిక వర్గానికి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతుంది అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ సూర్యనారాయణ బాబు తండ్రి ఐపీఎస్ గా చేసినా కూడా బీసీలకు వెన్నుదన్నుగా ఈ కుటుంబ నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీలకు రాజ్యాధికారం కోసం ముఖ్యమంత్రి పలు కార్పొరేషన్లు ఏర్పాటుచేయడంజరిగింది అన్నారు. తాను కాపు సామాజికవర్గానికి చెందిన వాడినైనప్పటికీ తమ పార్టీకి వెన్నెముకగా ఉన్న బీసీలు అంటే అత్యంత గౌరవం ఉందని గుర్తు చేశారు. తన విజయంలో ప్రతిసారి బీసీల పాత్ర ఉందని, ఈసారి కూడా బీసీలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్సీ సూర్యనారాయణబాబు బీసీ సామాజికవర్గం, అదే విధంగా శెట్టిబలిజలు కన్నబాబుకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నేతలు మాజీ మేయర్ పి.సరోజ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు,సర్పంచులు,సంఘాలనాయకులు పాల్గొన్నారు.

## పత్రికా రంగానికి స్వేచ్ఛ అవసరం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి, పారదర్శకతను పెంపొందించడానికి ,అట్టడుగు వర్గాల గొంతులను విస్తరించడానికి పత్రిక రంగానికి స్వేచ్ఛ అవసరమని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ పత్రిక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని జవాబుదారీగా ఉంచడంలో పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. సమాజంలో పత్రికా స్వేచ్ఛ యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పడానికి గాను 1993 నుండి ప్రతి ఏట మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. రోజు రోజుకి పత్రిక విలేకరులపై, యాజమాన్యంపై వేధింపులు, అణచివేత పెరిగిపోతున్నాయని అన్నారు. పత్రికా స్వేచ్ఛ మానవ హక్కులలో మిళితమై ఉందని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, సత్యనారాయణ, రాఘవరావు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఎన్.వి.శేఖర్, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు సర్వం సిద్ధం

### - జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు 2024 సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం తరపున తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం న్యూ ఢిల్లీ కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 26 జిల్లాల ఎన్నికల సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి,ఎస్పి లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించడం జరిగింది. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్,ఎస్పి, ఆరుగురు ఎన్నికల పరిశీలకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమండ్రీ పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు కే. బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు అనుగుణంగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. 1577 పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అదనపు పోలీసు బలగాలను కేటాయించాలని కోరారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వి ఎమ్ కమిషనింగ్ కు ఏర్పాట్లు చెయ్యడం జరిగిందనీ తెలియ చేసారు. మే 3, 4 తేదీల్లో ఆయా నియోజక వర్గాల పరిధిలో నిర్వహించే ప్రక్రియ ఈరోజు ప్రారంభించినట్లు తెలిపారు. కొవ్వూరు, నిడదవోలు ,



గోపాలపురం అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కాంత్ సరోఫ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి మైక్రో అబ్జర్వర్స్ నియమించడం జరిగిందన్నారు. వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయవలసినదిగా రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశామన్నారు. పోలీసు పరిశీలకులు బలరాం మీనా మాట్లాడుతూ, జిల్లాలో హింసాత్మక ఘటనలు ఏమి చోటు చేసుకోలేదని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తించి, అక్కడ వెబ్ కాస్టింగ్, వీడియో రికార్డింగ్ చెయ్యడం కోసం, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద, ఎన్నికల పూర్తి చేసిన తర్వాత "ఈ వి ఎమ్" లు భద్రపరిచే స్ట్రాంగ్ ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసేలా కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించడం లో భాగంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజమండ్రీ పార్లమెంటు నియోజక వర్గ వ్యయ పరిశీలకుల జై అరవింద్ మాట్లాడుతూ, పోటీలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలు, ఖర్చులకు చెందిన వివరాలు పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి మే ఒకటవ తేదీ వరకు చేసిన ఖర్చులపై తొలి సమావేశం నిర్వహించి, షాడో రిజిస్టర్ కు అనుగుణంగా ఆడిట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా పీవో, ఏపీవో లకీ తొలి విడతగా శిక్షణ కార్యక్రమం నిర్వహించా మన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా నియోజక వర్గాలకు ఈ వి ఎమ్ లు పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బందికి మే 6 , 8 తేదీల్లో 2 వ విడత శిక్షణ కార్యక్రమం, పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ రోజున సిబ్బంది, మెటీరియల్ తరలింపు రవాణా ప్రణాళికా సిద్ధం చేసినట్లు తెలిపారు. హెూం ఓటింగు ప్రక్రియ మే 2 న నిర్వహించామని, 1306 మందికి గాను 1268 ఓటు హక్కును వినియోగించు కున్నట్లు తెలిపారు. ఎన్నికలలో నిర్వహించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి వాహనాలు కదలికలు పై నిఘా పెట్టినట్లు మాధవీలత వివరించారు. ఓటర్ గుర్తింపు స్లిప్స్ పంపిణీ ప్రక్రియ ప్రారంభం చేసినట్లు తెలిపారు. ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ఓటర్ల ను ప్రభావితం చేసే క్రమంలో నగదు, ఇతర అనుబంధ వాటిపై నిఘా పెట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 15 చెక్ పోస్టులను ఇతర అనుబంధ శాఖల తో కలిసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్, సెబి, జి ఎస్ టి, ఎస్ జి ఏస్ టి, అటవీ తదితర శాఖల తో పోలీసు శాఖ సమన్వయం చేసుకోవడం జరిగిందనీ తెలియ చేసారు. ఈ సమావేశంలో అసెంబ్లి నియోజక వర్గ వ్యయ పరిశీలకులు నితిన్ కురాయన్ , రోహిత్ నగర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి -ఆదిలక్ష్మి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గము అంతగా అభివృద్ధిలోనూ సంక్షేమంలోనూ పరుగులు తీసిందని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అనపర్తి ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలం, పాలమూరు గ్రామంలో ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే స్వగ్రామం కావడంతో ఆదిలక్ష్మికి పెద్ద ఎత్తున మహిళలు ఆదిలక్ష్మి మద్దతు కానించి ఆమె వెంట నడుస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. ఆదిలక్ష్మికి అడుగడుగున హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుల గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, గ్రామంలో స్థానిక నాయకుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందని, ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ఆదిలక్ష్మి అన్నారు. గడిచిన ఐదు సంవత్సరములలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాలను చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రానన్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రజలకు వైఎస్ఆర్సిపి మేనిఫెస్టో వివరించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా డా. గూడూరు శ్రీనివాస్, అసెంబ్లీ అభ్యర్థిగా సత్తి సూర్యనారాయణ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సత్తి గీత వరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అనుసూరి పద్మావతి సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ గుడాల ధనలక్ష్మి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి, జడ్పిటిసి మాజీ ప్రతిపక్ష నాయకులు సత్తి రామారెడ్డి, మాజీ సర్పంచ్ మేడపాటి గంగిరెడ్డి, నాయకులు సత్తి అమ్మిరెడ్డి, మండ శ్రీ చంద్రారెడ్డి, తమలంపూడి ఆదిరెడ్డి, కొవ్వూరి సాంబశివా రెడ్డి, సత్తి భాస్కర్ రెడ్డి, పంచాయతీ వార్డు మెంబర్లు, ఇతర నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**కూనవరం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కూనవరంలో వైసీపీ శ్రేణులు ధనలక్ష్మీ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేపట్టారు. అవ్వ తాతలకు ఇంటింటికి పెన్షను రావాలంటే జగన్ ని గెలిపించాలని సంక్షేమ పథకాలను నిస్వార్థంగా అమలు జరుగుతున్న ప్రభుత్వానికి అందరూ మద్దతు పలకాలని వైసీపీ శ్రేణులు ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి భరత మూర్తి పట్టణ అధ్యక్షులు మోహన్ రావు వైసిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్వాసితులకి న్యాయం.. సీపీఎంతోనే సాధ్యం..



**కూనవరం, మేజర్ న్యూస్ :** ఇండియా కూటమి బలపరిచిన పీఎం అభ్యర్థి లోతా రామారావు ని గెలిపించాలని మండలంలోని పెద్దర్కూర్ గ్రామంలో డోర్ క్యాంపైన్ నిర్వహించారు కామెంట్ నాయకులు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య మాట్లాడుతూ నిర్వాసితుల పక్షాన, రైతుల పక్షాన పోరాడిన సీపీఎం పార్టీ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. పథకాలే తప్ప ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. ఓట్ల కోసం మాత్రమే ఈ ప్రాంత ప్రజలను వినియోగించుకుంటున్నారు తప్ప వారిని వరదల సమయం లో పట్టించు కోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజలు కష్టాలు తెలిసిన సీపీఎం అభ్యర్థులను గెలిపిస్తే అసెంబ్లీ లో పోరాడి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సీపీఎం నాయకులు కారం పుల్లయ్య, ఎంపీటీసీ అమ్మాజి, సర్పంచ్ నాగమణి,బాబు బొర్రయ్య, పాయం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పట్టిన వైసిపి దరిద్రాన్ని వదిలించండి

### -కందుల, బూరుగుపల్లి



**పెరవలి, మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి పట్టిన వైసిపి దరిద్రాన్ని మీ చేతిలో ఉన్న వజ్రాయుధం వంటి ఓటుతో వదిలించాలని నిడదవోలు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు ప్రజలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు మే మూడో తేదీ శుక్రవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం నడుపల్లినడుపల్లికోట మరియు కానూరు గ్రామాల్లోనిడదవోలు నియోజకవర్గం శాసనసభ ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు జనసేన నియోజకవర్గం సమన్వయకర్త బోగవల్లి ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించిన ఉమ్మడి పార్టీల నాయకులకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థిని దగ్గుపాటి పురందేశ్వరి కి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గానికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల తెదేపా అధ్యక్షుడు అధికార శ్రీను డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతిరాజు రవివర్మ పెరవల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పెప్పర రవికుమార్ తెజప నాయకులు వాకలపూడి వీర్రాజు ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ అనపర్తి సాంబమూర్తి జనసేన నాయకులు నందిప శ్రీనివాస చక్రవర్తి కోటిపల్లి మురళీకృష్ణ కొలసేతయ్య నాయుడు పాల సత్య వేరాస్వామి తదితరులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటమెరుగని నిమ్మకాయల చినరాజప్ప

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

ఓటమెరుగని యోధుడుగా పెద్దాపురం సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ హెూంమంత్రి, టిడిపి ఉమ్మడి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప ఓటమెరుగని ధీరుడుగా విజయపరంపర కొనసాగిస్తున్నారు. రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చినరాజప్ప గెలుపొంది మూడోసారి భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు దూసుకుపోతున్నారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి తోట సుబ్బారావు నాయుడుపై పదివేల ఆరువందల అరవైమూడు ఓట్ల మెజారిటీతో తొలిసారి గెలిచారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి తోట వాణిపై నాలుగువేల ఇరవైఏడు ఓట్ల మెజారిటీతో రెండవసారి విజయం సాధించి తన సత్తా ఏమిటో చూపించారు.

2019 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. అయినప్పటికీ పెద్దాపురంలో మాత్రం జగన్ ఫ్యాన్ గాలి వీయలేదు. అప్పటినుంచి నియోజకవర్గంలో పట్టు సాధిస్తూ అధికారం ఉన్నా, లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు నేనున్నానంటూ ముందుకు దూసుకుపోతూ భరోసా యిస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్‌తో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూనే ఉన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ తానున్నానంటూ ముందుకు వెళ్తూ నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టతకు పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు. ఇటీవల చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం సభలను కూడా ఆయన పూర్తిస్థాయిలో విజయవంతం చేశారు.

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పెద్దాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా నిలిచిన నాయకుడు చినరాజప్ప. కోవిడ్ మహమ్మారి సమయంలో ఆయన అందించిన సేవలు అజరామరం. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలను, నాయకులను చిత్రవిచిత్రంగా హింసించినా ధైర్యంగా నిలబడ్డారు.

ఎన్ని వ్యవహారాలు ప్రత్యర్థులు అధికారం అడ్డుపెట్టుకుని చేసినా చలించకుండా ప్రజల సేవకుడిగా నిలిచిన గొప్ప నాయకుడు చినరాజప్ప.మరో నాయకుడు చంద్రమౌళి టిక్కెట్ కోసం నియోజకవర్గంలో చేసిన చిలిపి పనులకు ఆయన నవ్వుతూ అంగీకరించారు. అధిష్టానం ఏమి చెబితే అది చేయడమే ఆయన విధి. ఇప్పుడు చంద్రమౌళిని కలుపుకుని వెళుతూ ఇటు జనసేన, బిజెపి నాయకులకు ఎంతో గౌరవాన్ని ఇస్తూ మొదటిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా చినరాజప్ప పడుతున్న కష్టం చాలా గొప్పది. మొత్తం మీద పెద్దాపురం నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించే దిశగా నిమ్మకాయల చినరాజప్ప పావులు కదుపుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం.

# గెలుపు... ఆధిక్యం వైకాపాదే



### -సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ది

### -కడియపుసావరం ఎన్నికల ప్రచారంలో మంత్రి వేణు

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** కడియపుసావరం త్వరలో జరగనున్న ఎన్నికల్లో గెలుపుతో పాటు ఆధిక్యం కూడా తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి మరియు వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ,రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ అన్నారు. కడియం మండలం కడియపుసావరం గ్రామంలో మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు ఆధ్వర్యంలో మంత్రి వేణు మరియు యమ్.పి అభ్యర్థి గూడూరి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి జగన్ ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా,యమ్.పిగా గెలిపించి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి వేణు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమన్నారు. జగన్ పాలనలో లక్షలాదిమందికి ఇళ్ల స్థలాల పట్టాలు అందించడమే గాక పరిపాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చి పేదవాడికి మంచి చేసిన ఘనత మన వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రతి రంగంలోనూ తన ముద్ర కనపడేలా వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం,వైద్య రంగం, పర్యటక రంగాలలో అనేక మార్పులు తీసుకొచ్చి ప్రతి రంగం సర్వతోముఖాభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే ధైర్యం లేక చంద్రబాబు నాయుడు జనసేన,బీజేపీ పార్టీలతో పొత్తు పెట్టుకుని గెలుపే లక్ష్యంగా ముందుకు వస్తున్నాయని ప్రతిపక్షాల పార్టీల ఆశలు ఆవిరి అవకతప్పదన్నారు. ప్రజలకు మంచి చేసిన పార్టీకి ప్రజలలో ఆదరణ ఎప్పుడు ఉంటుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గంలో గెలుపు కోసం ఆలోచించడం లేదని అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా ముందుకు వెళున్నామన్నారు. సచివాలయం కేంద్రంగా అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేసి ఇంటికే సంక్షేమాన్ని అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. 31 లక్షల ఇళ్లు మంజూరు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రానికి పేరు తీసుకొచ్చారన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేసారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చింది విజన్ ఉన్న మన జగనన్న మాత్రమేనని... జగనన్న పాలనతో మన కుటుంబాల్లో మంచి మార్పు వచ్చిందన్నారు. ఆ మార్పు కొనసాగేందుకు మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఇంట్లో ఫ్యాన్ ఉండాలి.. సింక్లో గ్లాస్ ఉండాలి.. ఇంటి బయట సైకిల్ ఉండాలి... జనం గుండెల్లో జగన్ ఉండాలి.. అంటూ ఉత్సాహపరిచారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించినవలసిందిగా కోరారు. నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు. గడిచిన ఐదేళ్లలో మీ ఇంటి బిడ్డగా జగనన్న ప్రతి ఒక్కరికి సంక్షేమా అందించారు.. మరోసారి జగనన్నను ఆశీర్వదించండి.. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించి జగన్ను ముఖ్యమంత్రి చేయాలని మంత్రి చెల్లుబోయిన వేణు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాపిరెడ్డి కామేష్,తోరాటి శ్రీను, యాదల సతీష్ చంద్ర స్టాలిన్,గిరిజాల బాబు,దోంతంశెట్టి వీరభద్రయ్య,భీమిరెడ్డి నాగేంద్ర, కొత్తపల్లి వెంకటేశ్వరరావు,గుత్తుల రమేష్,తోకల శ్రీను,కొండపల్లి పట్టియ్య,టేకి శ్రీను,సంగీతం వెంకటేశ్వర, రావు, తోకల వీర వెంకట్రావు,చిలుకూరి రామకృష్ణ, బిల్లకుర్తి ముత్యాలరావు,చింతపర్తి చిట్టిబాబు, హమీద్ బాషా,ఇబ్రాహీం బాషా, తదితరులు పాల్గొన్నారు

## పిఓ, ఏపిఓలకు రెండవ రోజు శిక్షణ

### - పర్యవేక్షించిన ఆర్వో సీతారామారావు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధులకు నియమితులైన పిఓ, ఏపిఓలకు రెండవ రోజు శిక్షణా కార్యక్రమం స్థానిక లూథరన్ హైస్కూల్ నందు శుక్రవారం నిర్వహించారు. పెద్దాపురం నియోజకవర్గ ఆర్వో జె.సీతారామారావు ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్‌లు పిఓ, ఏపిఓలకు ఇవిఎం, వివి ప్యాట్ నిర్వహణ, వాటి పనితీరు, ఎన్నికల విధులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్వో తెలుపుతూ ఎన్నికల విధులలో ఉండే సిబ్బంది ప్రతీ ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని, పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరగడంలో పిఓ, ఏపిఓలు కూడా క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. ప్రతీ ఉద్యోగి సమన్వయంతో పనిచేసినపుడే సమర్థవంతమైన సేవలు అందించగలమని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్‌లు, పిఓలు, ఏపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు మద్దతుగా ఎన్ఆర్ఐలు బస్సు యాత్ర



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎపి సిఎం జగన్మోహన్ రెడ్డి మద్ధతుగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించ డానికి ప్రపంచంలోని వివిధ దేశాల్లో సేవలందిస్తున్న ఎన్ఆర్ఐలు ఎపి వై నీడ్స్ జగన్ పేరుతో క్షేత్రస్థాయిలోకి వెళ్లడానికి సిద్ధమయ్యారని యూరప్‌కు చెందిన గోదావరి ఎన్ఐఆర్ కన్వీనర్ కార్తీక్ ఎల్లాప్రగడ వెల్లడించారు. వివిధ దేశాల నుంచి 10 రోజుల పాటు జగన్‌కు మద్ధతుగా ప్రచారం చేసేందుకు వచ్చిన ఎన్ఆర్ఐలను వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు టీకే విశ్వేశ్వరరెడ్డి ఘనంగా స్వాగతించారు. స్థానిక గౌతమ ఘాట్‌లో ఉన్న మహా కాళేశ్వరాలయాన్ని సందర్శించి మహాదేవుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణా ప్యాలెస్‌లో జరిగిన మీడియా సమావేశంలో కార్తీక్ ఎల్లాప్రగడ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. విద్యారంగంలో ఆయన చేపట్టిన సంస్కరణల కారణంగా సత్ఫలితాలు వచ్చాయన్నారు. మళ్లీ వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 130 మంది ఎన్ఆర్ఐలు రాష్ట్రంలో నాలుగు బృందాలుగా బస్సు యాత్ర చేపట్టాయన్నారు. గోదావరి బస్సు యాత్రలో భాగంగా తామంతా స్థానికంగా వైసిపి తరపున బరిలో ఉన్న అభ్యర్థులతో పాటు మేధావులు, విద్యావేత్తలు, సామాజిక వేత్తలు, విద్యార్థులతో సమావేశమై మరింత క్షేత్రస్థాయిలో వైసిపిని గెలిపించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. తాము ఏదో మాటల రూపంలో ఏ విషయాన్ని చెప్పడం లేదని డాక్యుమెంట్లు, వీడియాలతో సహా జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తామన్నారు. తాము 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా అఖండ మెజారిటీతో గెలిచేలా కృషి చేస్తామని వివరించారు. అప్పుల విషయంలో చాలా విష ప్రచారం జరుగుతోందని దాన్ని కూడా తప్పని నిరూపిస్తామన్నారు. వారి వెంట ఎన్ఆర్ఐలు భావిగడ్డ బ్రహ్మానందరెడ్డి, సారధి రెడ్డి వంగా, వినోద్ పేరూరి, కిషోర్ యాదవ్ తనిమికి, కుమారస్వామి, కామేష్ తాతపూడి తదితరులు ఉన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శనివారం
4 మే 2024
4

## పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కార్యక్రమం ఆర్వో సీతారామారావు ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ నెల 4వ తేది నుండి 6వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఆర్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ సుబ్రహ్మణ్యం, ఎంసిసి కన్వీనర్ మరియు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు మాజీ ఎంపీ హర్షకుమార్ మద్దతు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాజమండ్రి ఎంపీగా పోటీ చేస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ మద్దతు ప్రకటించారు. శుక్రవారం హర్ష కుమార్ స్వగృహానికి వెళ్లి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. తను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాజమండ్రి పార్లమెంటుకు పోటీ చేస్తున్నానని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. దీనిపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ మాట్లాడుతూ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ వైద్య వృత్తిలో అనేక సంవత్సరాలుగా తెలుసునని ప్రజలకు సేవ చేసే గుణం ఆయనలో ఉందని కొనియాడారు. తన సంపూర్ణ మద్దతు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఎల్లవేళలా ఉంటుందని ప్రకటించారు.

# కాకినాడ రూరల్‌లో జయహో జనసేన







- నానాజీ రోడ్ షో కు అడుగడుగునా నీరాజనాలు
- నేమాం శివాలయం వద్ద పూజలతో రోడ్‌షో ప్రారంభం
- ప్రత్యేక ఆకర్షణగా ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ మండలంలో శుక్రవారం జనసేన రోడ్ షో జనసంద్రంగా పోటెత్తింది. శుక్రవారం ఉదయం నేమం నుండి ప్రారంభం అయిన ర్యాలీ అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జనసేన కు అన్ని వర్గాల ప్రజలు పట్టం కట్టాలని కూటమి అభ్యర్థి పంతం నానాజీ కోరారు. చంద్రబాబు ఆలోచన, పవన్ కళ్యాణ్ ముందు చూపుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాల్లో విజయం సాధించనున్నదని తెలియ జేశారు. కాకినాడ రూరల్ నేమాం గ్రామంలో జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) రోడ్ షో ప్రచార కార్యక్రమం శివాలయం వద్ద విశేష పూజ కార్యక్రమాలతో ప్రారంభమైంది. పండూరు, తమ్మవరం, పెనుమర్తి, కొత్తూరు బర్మా కాలనీ గ్రామాల్లో ఆయనకు పూల వర్షాలతో స్వాగతం పలికారు. భారీగా గజమాలలతో ఆయన సత్కరించారు. కార్యకర్తలు, నాయకులు అభిమానాన్ని చాటుకున్నారు. రోడ్షోలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్తుడైన జగన్ పరిపాలించడం వల్లే రాష్ట్ర అధోగతి పాలైయిందని, అనుభవం కలిగిన చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం గాడిలో పడుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించడం తథ్యమని, జగన్ తొలిత ప్రజా తీర్పులో ఓటమి, తరువాత న్యాయస్థాన తీర్పులో ఘోర శిక్షలు ఎదుర్కోక తప్పదన్నారు. వైసిపి హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేయడంతో గత ఐదేళ్లలో ప్రజలంతా విసిగెత్తి పోయారన్నారు. ఎప్పుడు ఎలక్షన్లు వస్తాయా, ఎప్పుడు ప్రభుత్వాన్ని గద్దె దించుదామని ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ రోడ్ షో ప్రచార కార్యక్రమంలో టిడిపి రూరల్ కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, టిడిపి రూరల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, బిజెపి కాకినాడ పార్లమెంట్ సభ్యులు రంబాల వెంకటేశ్వరరావు, బిజెపి రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పితాని లీలావతి, బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు నందూరి సత్తిబాబు, జనసేన, టిడిపి, బిజెపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో ద్విచక్ర వాహనాల్లో ర్యాలీగా పాల్గొన్నారు.

## జనం మధ్య వారధిగా సేవ చేస్తున్న ఆర్ఎంపీలు

-ఆత్మీయ సమావేశంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నిత్యం జనానికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న బి ఎంపీల సేవలు ఆర్ఎంపీల సేవలు ప్రశంసనీయమని వైయస్సార్సీపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక రౌతు దాతలు కళ్యాణ మండపంలో శుక్రవారం బి.ఎం.పిల ఆత్మీయ సమావేశానికి రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయాన్ని అందించిన జగనన్నను మనమంతా సంరక్షించుకోవాలన్నారు. అయినా పరిపాలన దక్షతను చూసి ఆయనపరిపాలన దక్షతను ప్రజలంతా వేనోళ్ల ప్రశంసిస్తు న్నారన్నారు. తిరిగి జగనన్న అధికారంలోకి రానున్నారని, జగనన్న అందించిన అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతిస్తున్నారని మరొకసారి సీఎంని చేసేందుకు సిద్ధమయ్యారు అన్నారు. ప్రజలంతా రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, ఎంపీగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## టిడిపి కూటమి విజయం కోరుతూ రాజప్ప ఎన్నికల ప్రచారం



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** రాజప్ప ఎన్నికల ప్రచారం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా సంక్షేమ పాలనకు కూటమి విజయం ఎంతైనా అవసరం ఉందనీ, వైఎస్ఆర్సిపి పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవడం జరిగిందని, ప్రజలకు మంచి రోజులు రావాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని చిన రాజప్ప పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గుణం చంద్రమౌళి బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ లతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార వాహనంపై గ్రామంలోని ప్రతి వీధి తిరుగుతూ మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశ ప్రధాని జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్ అమలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం పట్టణ మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు మరియు ఇతర రాష్ట్ర, జిల్లాల నుండి వచ్చే, పోయే వాహనాలకు తూర్పు గోదావరి జిల్లా పోలీస్ వారి తరుపున విజ్ఞప్తి చేయునది ఏమనగా, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కడియం మండలం వేమగిరి నేషనల్ హైవే పైన గల గ్రౌండ్ నందు ది. 06.05.2024 తేదీన దేశ ప్రధాని యొక్క బహిరంగ కార్యక్రమం నిర్వహించడం వలన వేమగిరి జంక్షన్ మీదుగా వచ్చే, వెళ్లే వాహనాలకు కొన్ని ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలు విధించడం జరిగినది. ది. 06.05.2024 తేదీ ఉదయం 6 గంటల నుంచి ఈ క్రింది విధంగా ట్రాఫిక్ డైవర్షన్స్ అమలు జరుగును.

వేరే రాష్ట్రాల నుంచి మరియు జిల్లాల నుంచి వచ్చే వాహనాలకు ఈ క్రింది విధంగా ట్రాఫిక్ డైవర్షన్స్ అమలు జరుగును.

విజయవాడ నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలకు.

1) గుండుగొలను వైపుగా వచ్చే వాహనాలు నల్లజర్ల- దేవరపల్లి- గామన్ బ్రిడ్జ్ మీదుగా విశాఖపట్నం వెళ్ళవలెను.

2) తాడేపల్లిగూడెం వైపుగా వచ్చే వాహనాలు నల్లజర్ల- దేవరపల్లి- గామన్ బ్రిడ్జ్ మీదుగా విశాఖపట్నం వెళ్ళవలెను.

3) జొన్నాడ వైపుగా వచ్చే వాహనాలు మండపేట- రామచంద్రపురం- కాకినాడ- కత్తిపూడి మీదుగా వెళ్ళవలెను.

విశాపట్నం వైపు నుంచి విజయవాడ వెళ్లే వాహనాలకు.

1) కత్తిపూడి వైపుగా వచ్చే వాహనాలు పిఠాపురం- కాకినాడ- రామచంద్రపురం- జొన్నాడ మీదగా విజయవాడ వెళ్ళవలెను.

2) జగ్గంపేట మీదగా వెళ్లే వాహనాలు సామర్లకోట- కాకినాడ- రామచంద్రపురం- జొన్నాడ మీదగా విజయవాడ వెళ్ళవలెను.

జిల్లా పరిసర ప్రాంతాలలో వేమగిరి మీదుగా వచ్చి వెళ్లే వాహనాలకు 1) జీరో పాయింట్- గామన్ బ్రిడ్జ్- దేవరపల్లి మీదుగా విజయవాడ వెళ్ళవలెను. 2) జీరో పాయింట్- గామన్ బ్రిడ్జ- కొవ్వూరు- విజ్జేశ్వరం- పెరవలి- రావులపాలెం మీదగా వెళ్ళవలెను. 3) రాజానగరం- ద్వారపూడి- మండపేట- ఆలమూరు- జొన్నాడ- రావులపాలెం మీదగా వెళ్ళవలెను.

4) వేమగిరి- ధవలేశ్వరం- ఐ.ఎల్.టి.డి జంక్షన్- కోటిపల్లి బస్టాండ్ మీదుగా వెళ్ళవలెను. 5) వేమగిరి- కేశవరం- ద్వారపూడి- మండపేట- రామచంద్రపురం మీదుగా కాకినాడ వెళ్ళవలెను.

6) పెరవలి జంక్షన్ -సమిశ్ర గూడెం-విజ్జేశ్వరం- కొవ్వూరు- గామన్ బ్రిడ్జి మీద వెళ్ళవలెను. పై ట్రాఫిక్ డైవెర్షన్స్‌ని రాజమహేంద్రవరం పట్టణ మరియు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు గమనించి, తూర్పుగోదావరి జిల్లా పోలీసు వారికి

# జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి..

-సీఎం సంపూర్ణ ప్రోత్సాహంతోనే రాజమండ్రి అభివృద్ధి
-సిటీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజమండ్రి రూపురేఖలు మారుస్తా
-రాజమండ్రి 34, 40 వార్డులలో ఎంపీ భరత్ ఎన్నికల ప్రచారం..



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ ప్రోత్సాహంతోనే రాజమండ్రి నగరాన్ని అభివృద్ధి చేయగలిగానని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తెలిపారు. శుక్రవారం నగరంలోని 34వ వార్డు త్రీ టౌన్ పోలీసు స్టేషను ఎదురుగా గల రజకుల కల్యాణ మండపం వద్ద నుంచి టింబర్ మర్చంట్ హాల్ వీధి వరకూ 'గడప గడపకూ..' ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే 40వ వార్డు టింబర్ మర్చంట్ హాల్ వీధి నుండి కోటి లింగాల పేట, పేపర్ మిల్లు స్కూల్ గేట్ మీదుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకూ ఎన్నికల ప్రచారాన్ని ఎంపీ భరత్ నిర్వహించారు. 34వ వార్డులో పార్టీ ఇన్చార్జి పోలు విజయలక్ష్మి ఆధ్వర్యంలోను, 40వ వార్డులో పార్టీ ఇన్చార్జి బత్తిన అన్నవరం ఆధ్వర్యంలోనూ ఎన్నికల ప్రచారం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఆయా వార్డు ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ బాణాసంచా, పూలవర్షం కురిపిస్తూ ఎంపీకి అఖండ స్వాగతం పలికారు. గడప గడపలోనూ మహిళలు మంగళ హారతులిచ్చి, విజయ తిలకం దిద్ది నీరాజనాలు పలికారు. ఎంపీ భరత్ తో సెల్ఫీలు తీసుకునేందుకు యువతీ యువకులు, ఆయా కుటుంబ సభ్యులు ఉత్సాహం చూపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఎంపీ భరత్ పై అభిమానంతో మహిళలు పెద్ద ఎత్తున వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేయడం గమనార్హం. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అభివృద్ధి చేసిన ఎవరినైనా పార్టీ రహితంగా ప్రజలు అభిమానిస్తారు అనడానికి నగర వాసులు చూపించే అభిమానమే ఒక ఉదాహరణ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్ ఆశయ సాధనకు జగన్మోహన్ రెడ్డి అహరహం శ్రమిస్తున్నారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమంతోనే సమ సమాజ స్థాపన సాధ్యమని నమ్మిన సీఎం జగనన్న సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలంతో, మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ సుపరి పాలనకు జగనన్న నడుం కట్టారని చెప్పారు. గ్రామ స్వరాజ్య స్వరాజ్యంతోనే రాష్ట్ర అభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని తెలిపారు. పేదల రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్ది దేశంలోనే ఆదర్శంగా నిలపాలని జగనన్న కలలు కంటున్నారని, అది లక్ష్యానికి చేరువగా ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని ఎంపీ అన్నారు. రాజమండ్రి అంటే దివంగత వైఎస్సార్ కు ఎంతిష్టమో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికీ అంతే ఇష్టమన్నారు. రాజమండ్రి నగరంలో ఏ సమస్య చెప్పినా వెంటనే పరిష్కారానికి అధికారులతో చర్చించేవారని తెలిపారు. నగరంలో ఏ అభివృద్ధి పని ప్రారంభించినా ముందు జగనన్నకు చెప్పడం అలవాటని, భుజం తట్టి ప్రోత్సహించడమే కాకుండా ఏ సహాయం కావాలన్నా చెప్పమన్నారంటే ఈ నగర వాసులపై ఆయనకు ఎంత అభిమానమో వేరే చెప్పనవసరం లేదన్నారు. కరోనా కారణంగా రెండు మూడేళ్ళు ప్రజల ఆరోగ్యం, వైద్య సదుపాయాలు, వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు అందజేయడంపైనే దృష్టి సారించామని అన్నారు. మిగిలిన రెండేళ్ళలో నగరంలో ఇంత అభివృద్ధి చేశామంటే దానికి ప్రధాన కారణం జగనన్న, ఆ తరువాత జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తదితర ప్రభుత్వ యంత్రాంగమే అన్నారు. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ విషయాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో గట్టిగానే తలపడి సాధించానని చెప్పారు. ఒకసారి శాంక్షన్ అయి కేన్సిల్ అయితే మళ్ళా అనుమతి రావడం అనేది చాలా కష్టమన్నారు. టీడీపీ హయాంలో ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి శాంక్షన్ అయి కేన్సిల్ అయిందని, అది టీడీపీ పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్నారు. ఇప్పుడు ఆ బ్రిడ్జి నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చే సరికి అది మా ఘనత అని ప్రతిపక్ష టీడీపీ, కేంద్రం నిధులిస్తేనే పనులు ప్రారంభమయ్యాయని బీజేపీ.. ఇలా ఎవరికి వారు డబ్బా కొట్టుకోవడం చూస్తుంటే నవ్వొస్తోందన్నారు. మాజీ ఎంపీ మురళీమోహన్ ఉన్నప్పుడు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే ఉందని, అప్పుడు టీడీపీ కూడా ఎన్డీఏ భాగస్వామ్యమేనని మరి ఎందుకు నిర్మాణాన్ని చేపట్టలేదని సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి పనులు చేసిన తరువాత అదంతా మా గొప్పతనమని ప్రతిపక్షాలు జబ్బలు ఎగరేసుకోవడం వల్ల మీ అసమర్థత ప్రజలు గమనిస్తున్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. టీడీపీ హయాంలో రాజమండ్రి ఏ విధంగానూ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చంద్రబాబు కానీ, రాజమండ్రి మేయర్లు, టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు నగరాభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఎంపీగా రాజమండ్రి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దానని, ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే 'విశ్వ నగరం' గా అభివృద్ధి చేసి రాజమండ్రికి గత వైభవాన్ని తీసుకువస్తానని ఎంపీ భరత్ తెలిపారు. అందరి ఆశీస్సులు, మద్దతు కోరారు.

# కూటమికి ఓట్లేయండి... రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఇది అఖరి పోరాటం
- ఈ పోరాటంలో న్యాయ నిర్ణేతలు "ఓటర్లే"
- 10వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కూటమికి ఓట్లేసి-రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రజలను కోరారు. స్థానిక 10వ డివిజన్‌లో హనుమాన్ నగర్‌లో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, నాయకులు వాసిరెడ్డి బాబీ తదితరుల ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సదరు డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పాలన, గడిచిన ఐదేళ్ల జగన్ పాలనను ప్రజలకు ఆయన వివరించి, త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని కోరారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 'మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి అరాచక పాలన అందించిన ఘనత జగన్‌దేనని అన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారాన్ని చేపట్టి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. సంక్షేమాన్ని తీసుకువచ్చిందే తెలుగుదేశం పార్టీ అని, అందుకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు' అంటూ ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను, సంస్కరణలను ప్రస్తావించారు. అదే ఒరవడిని టీడీపీ అధినేత చంద్రబాబు కొనసాగిస్తున్నారని వివరించారు. "జగన్ ఈ ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. జాబ్ కేలెండర్ పేరుతో జగన్ మోసం చేశారని దుయ్యబట్టారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారన్నారు. కూటమి శక్తిని ఎవరూ ఆపలేరని అన్నారని అన్నారు. సూపర్ సిక్స్ హామీలు పాశుపతాస్త్రాలుగా అభివర్ణించారు. చంద్రబాబు అధికారం చేపట్టగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే పెడతారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుపై చంద్రబాబు రెండో సంతకం చేస్తారన్నారన్నారు. ఇక రాజమండ్రి విషయానికి వస్తే సుందరీకరణకు, అభివృద్ధికి తేడా తెలియని మార్గాని భరత్ రామ్ వంటి వారు రాజకీయాలకు పనికిరానని, ప్రజా ప్రతినిధులుగా అస్సలు పనికిరారన్నారు. అటువంటి తప్పులు తాము చేయమని, అసల్కెన అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టీడీపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్టీయే కూటిమి అందరికీ అండగా ఉంటుందని, అధికారంలోకి వచ్చిన తరువాత అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు మారాలంటే సైకిల్ గుర్తుపై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పంచకట్ల శివ, ఎలక్ట్రికల్ సత్యనారాయణ, మహమ్మద్ ఖాన్ బాయ్, వాసంశెట్టి బుజ్జి, కె అప్పారావు, రాజేష్, సుబ్రహ్మణ్యం, బాపూజీ, జయరామ్, శివ అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి మేనిఫెస్టో

- కార్యసాధకుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ను గెలిపించండి
- కాకినాడ పార్లమెంటు తుని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవు మధు వీరేష్





**తుని, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి మేనిఫెస్టో ఉందని, కార్యసాధకుడు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ గెలిపించాలని కాకినాడ పార్లమెంట్ తుని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవు మదు వీరేష్ ఓటర్లను అభ్యర్థించారు. తొండంగి మండలం గోపాల పట్నం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు గుడ్ మార్నింగ్ జనసేన ద్వారా మధు వీరేష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బెండపూడి నాయుడు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణ వేణి, ఉమ్మడి జిల్లా జాయింట్ సెక్రటరీ పలివెల లోవరాజు గారు గోడే గంగాధర్, యడ్ల వరహాలు బాబు, యడ్ల బంగారు బుజ్జి యడ్ల నరసింహామూర్తి, యడ్ల ప్రకాష్, సంగం శ్రీను, ఇండగపల్లి చంటి,గంపల సతీష్, సలగలా రాజకుమార్, యు. మురళి, హరీష్, మరువడపంతులు, బోనం చినబాబు, మందపల్లి రాంబాబు, కండవల్లి గణేష్, చిన్నారావు, రాంప్రసాద్, పొన్నగంటి బద్రి, రాము, మరియు జనసైనికులు పాల్గొని ఉపాధి కూలీలకు టీ పంపిణీ చేశారు. కాకినాడ జిల్లా అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

## టిడిపి కూటమి విజయం కోరుతూ రాజప్ప ఎన్నికల ప్రచారం.



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** రాజప్ప ఎన్నికల ప్రచారం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా సంక్షేమ పాలనకు కూటమి విజయం ఎంతైనా అవసరం ఉందనీ, వైఎస్ఆర్సిపి పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవడం జరిగిందని, ప్రజలకు మంచి రోజులు రావాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని చిన రాజప్ప పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గుణం చంద్రమౌళి బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ లతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార వాహనంపై గ్రామంలోని ప్రతి వీధి తిరుగుతూ మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజప్ప గెలుపు కోరుతూ చల్లా బుజ్జి ఎన్నికల ప్రచారం

**సామర్లకోట మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప ను ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.